
www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
గురువారం
20 మార్చి 2025

## విలేఖరులు కావలెను


కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003



# బడ్జెట్ రూ.3.04 లక్షల కోట్లు

3లో

కలంజ్యోతి, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను నేడు ఉభయసభల్లో ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో తెలంగాణ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర వార్షిక ప్రణాళికను ప్రభుత్వం శాసనసభ, మండలిలో బుధవారం ప్రవేశపెట్టింది. ఈరోజు ఉదయం 11 గంటలకు అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. రెండు సభల్లోనూ ప్రశ్నోత్తరాలు రద్దు చేసి నేరుగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు. మూలధన వ్యయం రూ.36,504 కోట్లు. వ్యవసాయ శాఖ రూ.24,439 కోట్లు. పశు సంవర్ధకం రూ.1,674 కోట్లు. పౌరసరఫరాల శాఖ రూ.5,734 కోట్లు. విద్యా రంగం రూ.23,108 కోట్లు. కార్మిక శాఖ రూ.900 కోట్లు. పంచాయతీరాజ్ శాఖ రూ.31,605 కోట్లు. మహిళా శిశు సంక్షేమ శాఖ రూ.2,862 కోట్లు. ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు. ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు. బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు. ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ ను ప్రవేశపెట్టడానికి ముందు ఆమోదం తెలపడానికి రాష్ట్ర మంత్రివర్గం ఉదయం 9.30 గంటలకు శాసనసభ కమిటీ హాల్ లో సమావేశమయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కేబినెట్ భేటీలో 2025-26 బడ్జెట్ పై చర్చించారు. బడ్జెట్ ప్రాధాన్యాలు, కేటాయింపులు, నిధుల సర్దుబాటు, లక్ష్యాలు, కార్యాచరణపై మంత్రులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి.



- అసెంబ్లీలో ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం భట్టి.. మండలిలో మంత్రి శ్రీధర్ బాబు
- ఆరు గ్యారంటీ పథకాలకు రూ.56,084 కోట్ల కేటాయింపులు
- పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధికి రూ.31,605 కోట్లు
- దేవాదాయ, ధర్మాదాయ శాఖకు రూ.190 కోట్లు
- క్రీడలకు దక్కని ప్రాధాన్యం రూ.465 కోట్లు అరకొర కేటాయింపులు
- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్ల చొప్పున 4.50 లక్షల ఇళ్లు

---

- ఎస్కవేటర్లతో మట్టితీసే పనులు ముమ్మరం,
- నిరంతరాయంగా కొనసాగుతున్న ఊట నీటి తొడివేత ప్రక్రియ
- డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్

4లో



## టన్నెల్ లో టీబీఎం ప్లాట్ ఫామ్ తొలగింపు పనులు వేగవంతం

---

ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్

## చారిత్రాత్మక నిర్ణయాలు

నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

2లో



కలంజ్యోతి

గురువారం 20.03.2025 General News



## అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**కలంజ్యోతి, మల్యాల :** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీఆంజనేయ స్వామిని బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో విజయం పొందిన బీజేపీ అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డి దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల ముందు కట్టిన ముడుపును స్వామివారి సన్నిధిలో విప్పారు. అర్చకులు వేద మంత్రోచ్చరణలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనను సత్కరించి, ఆలయ అర్చకులు ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గాజుల మల్లేశం, ప్రవీణ్, ముత్యాల మధు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిభావం అలవర్చుకోవాలి

### షేక్ మహబూబ్

**కల్లంజ్యోతి, అందోలు :** చదువుతోపాటు పిల్లలలో భక్తి భావం కూడా పెంపొందించాలని ఈవీ-9 నేషనల్ ఛానల్ స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్ అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని పాల్పనూర్ గ్రామంలో ఉన్న మదర్సాలో అనాధ పిల్లలకు దుస్తుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధ మైనారిటీ పిల్లలకు మదర్సాలు ఆశ్రయం కల్పిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ బట్టల పంపిణీకి సహకరించిన ఈవీ-9 నేషనల్ ఛానల్ సీఈవో సుభానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మదర్సా నిర్వాహకులు అహిమద్ మాట్లాడుతూ ఈ అనాధ పిల్లలను గుర్తించి బట్టలు పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ వారిని అభినందించారు. కార్యక్రమంలో విలేకరులు శ్రీనివాస్ నాయక్, రవీందర్ పాల్గొన్నారు.





## మంత్రిని కలిసిన సౌజన్య

**కలంజ్యోతి, గీసుకొండ :** మండలంలోని ఎల్కుర్తి హవేలి గ్రామానికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్యగౌడ్ బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జైబాబు.. జై భీమ్.. జై సచ్చిదాన్ అభియాన్ రాష్ట్ర సన్నాహక హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్న ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.



## ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయాలు

### డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు

**కలంజ్యోతి, నిర్మల్ :** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. బీసీ రిజర్వేషన్ లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం పై హర్షం వ్యక్తం చేస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ చేస్తానని హామీ ఇచ్చి దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన అనంతరం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడు నెలల్లో శాసన ప్రక్రియను పూర్తి చేసిందన్నారు. 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి న్యాయం లభించినట్లైందని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్ను, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సమరసింహారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి, మాజీ కౌన్సిలర్లు కత్తి నరేందర్, ఎస్పీ రాజు, రామకృష్ణ , దర్శనం చిన్నయ్య, ఆలయ కమిటీ చైర్మన్ లు గంగోని భూరాజ్, కొండ శ్రీనివాస్, కొడుకుల శ్రీకాంత్, కొండ్రు రామ్ రెడ్డి, గాజుల రవి కుమార్, అయ్యన్నగారి పోశెట్టి, బండిశీల సాగర్, చిరంజీవి, నరేందర్, కత్తి సురేష్ , కత్తి విష్ణు, బండి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుపై హర్షం

### ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

**కలంజ్యోతి, జగిత్యాల :** తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి, ఆమోదం పొందిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ధుమాల రాజ్ కుమార్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, జగిత్యాల నియోజకవర్గ నాయకులు, అంబేద్కర్ సంఘం సభ్యులు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోందని, దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం, ఎంతో మంది ప్రాణాలు అర్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరి నాగభూషణం, మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ, దుమాల తిరుపతి, కొంగర పవన్, దుమాలా గంగాధర్, నక్క గంగాధర్, మ్యాకల పవన్, మేక పవన్, సంకె మహేష్, గజ్జెల రాజు, మహేశ్వర్ రెడ్డి, క్రాంతి, డాన్ శ్రీను, ఎవుసం గంగాధర్, దుమాల చంద్రం, దుమల శ్రీనివాస్, ఇప్పల భూమయ్య, మహేశ్వర్ రావు, మసీదు రాజాం, తడగొండ భూమయ్య, తడగొండ లక్ష్మణ్, కిషన్, బొల్లారపు మహేష్, బడుగు శ్రీనివాస్, నరేష్, రెండ్ల మహేష్, నాయకులు, యూత్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



కలంజ్యోతి 3
గురువారం 20.03.2025 General News



# బడ్జెట్ రూ .3.04 లక్షల కోట్లు



**కలంజ్యోతి, హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను నేడు ఉభయసభల్లో ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో తెలంగాణ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. 202526 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర వార్షిక ప్రణాళికను ప్రభుత్వం శాసనసభ, మండలిలో బుధవారం ప్రవేశపెట్టింది. ఈరోజు ఉదయం 11 గంటలకు అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. రెండు సభల్లోనూ ప్రశ్నోత్తరాలు రద్దు చేసి నేరుగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు. మూలధన వ్యయం రూ.36,504 కోట్లు. వ్యవసాయ శాఖ రూ.24,439 కోట్లు. పశు సంవర్ధకం రూ.1,674 కోట్లు. పౌర సరఫరాల శాఖ రూ.5,734 కోట్లు. విద్యా రంగం రూ.23,108 కోట్లు. కార్మిక శాఖ రూ.900 కోట్లు. పంచాయతీరాజ్ శాఖ రూ.31,605 కోట్లు. మహిళా శిశు సంక్షేమ శాఖ రూ.2,862 కోట్లు. ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు. ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు. బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు. ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శాసన మండలిలో బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ ను ప్రవేశపెట్టడానికి ముందు ఆమోదం తెలపడానికి రాష్ట్ర మంత్రివర్గం ఉదయం 9.30 గంటలకు శాసనసభ కమిటీ హాల్ లో సమావేశమయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కేబినెట్ భేటీలో 202526 బడ్జెట్ పై చర్చించారు. బడ్జెట్ ప్రాధాన్యాలు, కేటాయింపులు, నిధుల సర్దుబాటు, లక్ష్యాలు, కార్యాచరణపై మంత్రులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి.

- హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ 2050
- కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్ అభివృద్ధి
- రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.12,000 ఆర్థిక సహాయం
- 25.35 లక్షల రైతులకు రూ. 20,616 కోట్లు రుణ మాఫీ
- మహాలక్ష్మి స్కీమ్ ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- 43 లక్షల కుటుంబాలకు గ్యాస్ సబ్సిడీ రూ. 433 కోట్ల ఖర్చు
- గృహజ్యోతి పథకంలో 50 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్
- 4.5 లక్షల ఇండ్ల నిర్మాణానికి ఇందిరమ్మ ఇండ్లు పథక ప్రారంభం
- ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంపు
- వడ వరి కొనుగోలుకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్
- ఎగుమతులకు ఆయిల్ పామ్ రైతులకు అదనపు సబ్సిడీ
- పశుసంవర్ధన శాఖకు రూ. 1,674 కోట్లు టీకా ఉత్పత్తి కేంద్రం విస్తరణ
- విద్యా రంగానికి రూ. 23,108 కోట్లు - యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు
  ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి
- యువత కోసం యంగ్ ఇండియా టెక్నికల్ యూనివర్సిటీ ప్రారంభం
- ఉద్యోగావకాశాల కల్పనకు డిజిటల్ ఉపాధి కేంద్రం
- తెలంగాణకు తలసరి ఆదాయం రూ. 3,79,751 దేశ సగటు కంటే అధికం
- రాష్ట్రీయ స్థాయిలో మహిళా ఉపాధి శాతం 52.7 దేశంలో అత్యధికం:

**ఆరోగ్య శాఖ..**

- ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంపు
- కొత్తగా 1,835 వైద్య చికిత్సలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేరిక
- 90 లక్షల పేద కుటుంబాలకు ఆరోగ్యశ్రీ లబ్ధి
- ఆరోగ్యశ్రీ ప్యాకేజీల ఖర్చును 20శాతానికి పెంపు
- 163 కొత్త చికిత్సలు ఆరోగ్యశ్రీలో చేరవచ్చన్న ప్రభుత్వం
- వైద్య కళాశాలలకు భారీగా నిధులు కేటాయింపు
- ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యానికి భారీ మద్దతు

**విద్యా రంగం :**

- 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు రూ. 11,600 కోట్లు
- ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు
- స్కూల్స్ లో ఐఐటీజేఈఈ, నీట్ కోచింగ్‌తో పాటు ఉచిత వసతులు
- గురుకులాల కోసం డైట్ ఛార్జీలు 40 శాతం, కాసటిక్ ఛార్జీలు 200శాతం పెంపు
- పాఠశాలల్లో గ్రీన్ ఎనర్జీ కోసం సౌర విద్యుత్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులు
- విద్యార్థులకు ఉచితంగా సాయంత్రం స్నాక్స్ పథకం
- సంక్షేమ వసతి గృహాల్లో నికామన్ డైట్ స్కీం అమలు ప్రారంభం.

**యువత – ఉపాధి రంగం :**

- ముచ్చర్లలో యంగ్ ఇండియా టెక్నికల్ యూనివర్సిటీ ఏర్పాటుకు శ్రీకారం
- ఏఐ సిటీగా 200 ఎకరాల్లో ప్రత్యేక టెక్ హబ్
- తెలంగాణలో నిరుద్యోగం రేటు 22.9శాతం నుంచి 18.1శాతానికి తగ్గింపు
- 57,946 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ముగింపు
- ఐటీ ఐఎస్ ను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా రూపాంతరం
- తెలంగాణ డిజిటల్ ఉపాధి కేంద్రం పునరుద్ధరణ
- రాజీవ్ యువ వికాసం పథకానికి రూ.6,000 కోట్లు - యువతకు స్వయం ఉపాధికి పుష్టి
- బీఎఫ్ఎస్ఐ రంగంలో విద్యార్థులకు ప్రత్యేక కోర్సులు - 38 కళాశాలల్లో ప్రారంభం

**సాంకేతిక, పారిశ్రామిక రంగం**

- హైదరాబాదును గ్లోబల్ టెక్ సిటీగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్
- బయోటెక్నాలజీ, ఫార్మా, ఈవీ తయారీకి ప్రత్యేక పారిశ్రామిక ప్రోత్సాహకాలు
- మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజ్‌ల అభివృద్ధికి మద్దతు
- "చైనా+1" విధానం కింద తెలంగాణను గ్లోబల్ తయారీ హబ్‌గా అభివృద్ధి
- పశువైద్య టీకాల తయారీ కేంద్రాన్ని శాంతి నగర్ నుండి మమ్మడిపల్లి కి తరలింపు

**రైతు సంక్షేమం ..**

- రైతులకు రూ. 20,616 కోట్ల రుణ మాఫీ
- రైతు భరోసా కింద ఎకరాకు రూ.12,000 రైతు భరోసాకు రూ. 18,000 కోట్ల బడ్జెట్
- సాగు భూముల వడపోతకు గ్రామ సభల ధృవీకరణ
- సన్న వడలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్
- 40 లక్షల ఎకరాల్లో సన్న వడ సాగు విస్తరణ
- ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్య 8,332కు పెంపు
- ఆయిల్ పామ్ సాగుకు టన్నుకు రూ. 2,000 అదనపు సబ్సిడీ
- వడల బోనస్ కింద రైతులకు రూ. 1,206 కోట్లు చెల్లింపు
- పశుసంవర్ధన శాఖకు రూ. 1,674 కోట్లు కేటాయింపు
- పశువైద్య టీకాల తయారీలో భారీ విస్తరణ ప్రణాళిక
- వేవసాయ మారకెట్లకు రూ.181 కోట్లతో ఆధునిక సదుపాయాలు

**మహిళా సంక్షేమం..**

- మహాలక్ష్మి బస్సులో ఉచిత ప్రయాణానికి రూ. 5,005 కోట్లు ఆదా
- ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి రూ. 433 కోట్లు
- ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరుపై మంజూరు నిర్ణయం
- మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో దేశంలో అత్యధిక శాతం
- మహిళా ఉపాధి శాతం 52.7శాతం - దేశ సగటు కన్నా ఎక్కువ
- కోఠి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు
- మహిళా విద్యకు ప్రత్యేకంగా గురుకులాల మౌలిక సదుపాయాల పెంపు
- రేషన్ కార్డుల మంజూరులో మహిళా ప్రధాన కుటుంబాలకు ప్రాధాన్యత



- మహిళలకు టెక్నికల్ స్కిల్స్ పై ప్రత్యేక శిక్షణ కేంద్రాలు
- మహిళా హాస్టల్స్, సంక్షేమ హాస్టల్స్ లో కామన్ డైట్ స్కీం అమలు
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల్లో బాలికలకు ఉచిత ఐఐటీ, నీట్ కోచింగ్

**హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ 2050కు శ్రీకారం**

- మాస్టర్ ప్లాన్‌లో గ్లోబల్ టెక్ హబ్ లక్ష్యంగా ప్రణాళిక
- హైదరాబాద్ ను గ్రీన్ టెక్ సిటీగా తీర్చిదిద్దనున్న ప్రభుత్వం
- "తెలంగాణ రైజింగ్ 2050" లక్ష్యంగా రూ. ట్రిలియన్ ఎకానమీ వైపు అడుగులు
- డిజిటల్ తెలంగాణ కోసం మాస్టర్ ప్లాన్ - సౌర, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులు
- ముచ్చర్లలో యంగ్ ఇండియా టెక్నికల్ యూనివర్సిటీ ఏర్పాటు
- ఏఐ సిటీ కోసం 200 ఎకరాల్లో ప్రత్యేక టెక్నాలజీ సిటీ ప్రణాళిక
- ఐటీఐఎస్ ను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చనున్న ప్రభుత్వం
- 65 ఐటీఐఎస్ లో టాటా టెక్నాలజీ భాగస్వామ్యంతో ప్రత్యేక కోర్సులు
- బీఎఫ్ఎస్ఐ రంగంలో టెక్ ట్రైనింగ్ - 10,000 మంది విద్యార్థులకు లబ్ధి
- తెలంగాణ డిజిటల్ ఉపాధి కేంద్రానికి ఆధునికీకరణ
- హైదరాబాద్ ఐటీ, ఫిన్‌టెక్ రంగాల్లో ఉపాధి వృద్ధి కేంద్రంగా ఎదుగుతుంది
- బయోటెక్, ఫార్మా, ఈవీ తయారీలో గ్లోబల్ తయారీ హబ్‌గా తెలంగాణ
- ప్రైవేట్ మరియు ప్రభుత్వ భాగస్వామ్యంలో టెక్ స్కిల్స్ పెంపు
- 'తెలంగాణ-చైనా +1' విధానంతో ఇండస్ట్రీలో ముందుండే లక్ష్యం
- టెక్ స్కిల్స్ కోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్స్ ప్రారంభం
- కొత్తగా డిజిటల్ ప్లాట్‌ఫాంలపై ఉపాధి అవకాశాల విస్తరణ
- యువత కోసం టెక్ , ఏఐలో ప్రాథమిక స్థాయి శిక్షణ ప్రారంభం.



## కలెక్టరేట్ ముట్టడి..

**కలంజ్యోతి, నిర్మల్ :** తమ సమస్యల సాధన కోసం ఆశ కార్యకర్తలు చేసిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. ముందుగా నిర్ణయించుకున్న మేరకు ఆశ కార్యకర్తలు ఉదయమే కలెక్టరేట్ కు చేరుకున్నారు. కలెక్టరేట్ లోకి ఎవరిని వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న అన్ని శాఖల అధికారులను కలెక్టర్ ఆఫీసులోకి వెళ్లకుండా ఆశా వర్కర్లు అడ్డుకోవడంతో పోలీసులు, ఆశ లకు మధ్య వాగ్వాదం నెలకొంది.దీంతో జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అక్కడికి చేరుకున్నారు. వచ్చి అందరూ ఆశ వర్కర్లతో మాట్లాడి వినతి పత్రాన్ని స్వీకరించారు. కుష్టు సర్వే డబ్బులను ఇస్తామని హామీ ఇస్తూ వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్మల్ జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.గంగామణి, ఉపాధ్యక్షులు చంద్రకళ, భాగ్య, విజయ, సరిత, ఇంద్రమాల నంద, జిల్లా సహాయ కార్యదర్శులు, జ్యోతి, శ్యామల, సుగుణ, మౌనిక, సులోచన, జిల్లా కోశాధికారి రామలక్ష్మి కమల, విజయ పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పాలాభిషేకం చేశారు. బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదం తెలుపుతూ అసెంబ్లీ సమావేశంలో క్యాబినెట్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాసు గుప్తా, నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, లలిత, నర్సింగ్ రావు, మండల అధ్యక్షులు మల్లేష్, రవిగౌడ్ సాగర్, యూత్ కాంగ్రెస్ నాయకులు తలారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

**కలంజ్యోతి, మల్యాల :** బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఆమోదం తెలుపడంతో మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం ఫొటోలకు మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీసీలకు విద్య ఉద్యోగాలపై, స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లులు పెంచుతూ శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులకు ఆమోదించడంతో, రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించినందుకు, నాయకులు స్వీట్స్ పంచుతూ, పటకలు పేల్చుతూ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీను, ఆనందరెడ్డి, ప్రవీణ్, నాని, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టన్నెల్‌లో టీబీఎం ప్లాట్‌ఫామ్
# తొలగింపు పనులు వేగవంతం

**కలంజ్యోతి, నాగరూ కర్నూల్ :**




ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక బృందాలతో సహాయక చర్యల వేగవంతానికై ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, పలు సూచనలు సలహాలు ఇస్తున్నట్లు డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. వారు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, బుధవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులు, ఆర్మీ అధికారి కల్నల్ పరీక్షిత్ మెహర, వికాస్ సింగ్, ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులు డాక్టర్ హరీష్, సింగరేణి ఉన్నత అధికారి బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి హరినాథ్ రెడ్డి, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, అన్వి రోబోటిక్ ప్రతినిధులు విజయ్, అక్షయ్, హైడ్రా, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, దక్షిణ మధ్య రైల్వే అధికారులతో, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ లోపల టీబీఎం (టన్నెల్ బోరింగ్ మెషిన్) ప్లాట్ ఫాం కత్తిరించే ప్రక్రియ, ఎస్కవేటర్లతో మట్టి తొలగింపు, అలాగే ఊట నీటి తొడివేత వంటి పనులను పర్యవేక్షిస్తూ సహాయక బృందాలలో సమన్వయం కుదురుస్తూ సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 800, టన్నుల స్టీల్ ను లోకో ట్రైన్ ద్వారా, 800, టన్నుల మట్టిని, కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



డీ1, డీ2 ప్రదేశాలలో సహాయక బృందాలతో చేపడుతున్న పనులు అత్యంత వేగంగా కొనసాగుతున్నాయన్నారు. డీ1, డీ2 ప్రదేశాలలో జరుగుతున్న తవ్వకాలలో అడ్డంకిగా ఉన్న టీబీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్ల ద్వారా తొలగిస్తూ, మట్టిని ఎస్కవేటర్ల ద్వారా కన్వేయర్ బెల్ట్ గుండా బయటకు తరలిస్తున్నట్లు, నాలుగు ఎస్కవేటర్లు, బాబ్ క్యాట్లు నిరంతరాయంగా మట్టి, స్టీల్ తొలగించే పనుల్లో నిమగ్నమైనట్టు తెలిపారు. ఈ ప్రదేశాల వరకు లోకో ట్రైన్ ట్రాక్ పునరుద్ధరణ కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాలతో బురద మట్టిని వాటర్ జెట్, సహాయంతో తొలగిస్తున్నట్లు, సహాయక బృందాలు సమన్వయంతో రెట్టింపు వేగంతో సహాయక చర్యలు చేపడుతూ, డీ1, డీ2 ప్రాంతాల్లో సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు.

### రెండు సహకార సంఘాలకు
## స్పెషల్ ఆఫీసర్స్

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలంలోని పోతారం, నూకపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పోతారం సొసైటీలో జగిత్యాల అసిస్టెంట్ రిజిస్టర్ సుజాత, నూకపల్లి సొసైటీలో మేట్పల్లి అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టినట్లు బుధవారం ఆయా సంఘాల సీఈఓలు తెలిపారు. అయితే మండలంలో నాలుగు సహకార సంఘాలు మల్యాల, తక్కళ్ళపల్లి, పోతారం, నూకపల్లి ఉండగా, రెండింటికీ మాత్రమే స్పెషల్ ఆఫీసర్స్ ను నియమించడం గమనార్హం. కేవలం బీఆర్ఎస్ ప్రాతినిథ్యం వహిస్తున్న సొసైటీలలో మాత్రమే స్పెషల్ ఆఫీసర్స్ నియమించడం ఎంతవరకు సమంజసమని నూకపల్లి చైర్మన్ మధుసూదన్ రావు ప్రశ్నించారు.





## ఓటర్ నమోదు పక్కాగా నిర్వహిస్తాం

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లాలో ఎలక్షన్స్ నిర్వహణ మరియు ఓటర్ నమోదు పక్కాగా నిర్వహిస్తాంమని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఆర్డీవోలు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఎంతమంది ఓటర్స్ ఎన్ని పోలింగ్ స్టేషన్లో ఉన్నాయి అని రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. ఓటర్ నమోదు ప్రక్రియ ఇప్పటికప్పుడు షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫారం 6 ఫామ్ ద్వార ఎప్పటికపుడు కొత్తగా ఓటర్లు నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫామ్ 8 ద్వారా చిరునామా అడ్రస్ మార్పులు చేర్పులు చేసుకోవచ్చన్నారు. బూత్ లెవెల్లో రాజకీయ పార్టీ ప్రతినిధులు ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో, కలెక్టరేట్ పరిపాలన హకీమ్, ఆర్డీవోలు, మధుసుధను, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- హైదరాబాద్ గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు ఈ బడ్జెట్ ఉపయోగం
- వ్యవసాయ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**కలంజ్యోతి, వేములవాడ :** రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో వారు మాట్లాడుతూ అనవసర హంగామా లేకుండా వాస్తవికతకు అద్దం పట్టేలా బడ్జెట్ ను రూపొందించాలని పేర్కొన్నారు.. పేదలు రైతులు మహిళలు దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాలను సంతృప్తి పరిచేల బడ్జెట్ ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దార్శనికతకు అర్థం పట్టేలా బడ్జెట్ ఉందని తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ రూ.3,04,965 కోట్లని, రెవెన్యూ వ్యయం రూ.2,26,982కోట్లు, మూలధన వ్యయం రూ36,504 కోట్లుగా ఉందని తెలిపారు. ఈ బడ్జెట్ తెలంగాణ భవిష్యత్తుకు మరింత గట్టి పునాదులు వేసేలా చర్యలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ధ్యేయంగా బడ్జెట్ ఉందన్నారు. వచ్చే పదేళ్ల కాలంలో తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని, తెలంగాణ రైజింగ్ 2050 ప్రణాళిక విజయవంతం అయ్యే దిశగా ఈ బడ్జెట్ అడుగులు వేసిందన్నారు. గత ఏడాదితో పోల్చితే తెలంగాణ వృద్ధి రేటు 10.01 శాతంగా నమోదు అయిందని ఇది దేశ అభివృద్ధి రేటు కంటే ఎక్కువని, తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 దేశ తలసరి ఆదాయం కంటే 1.8 రెట్లు అధికంగా ఉందన్నారు. సేవారంగం 66.04 శాతం ఉండడం తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధికి నిదర్శనమని, వ్యవసాయ అనుబంధ రంగాలు 17.03 శాతం ఉంటూ దాదాపు 42.07 శాతం మంది ఉపాధి పొందుతున్నారన్నారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణం వల్ల ఆడబిడ్డలకు రూ.5005 కోట్ల లబ్ధి జరిగిందని ఇప్పటివరకు 149.63 కోట్ల మహిళలు ఉచిత ప్రయాణం చేశారని తద్వారా ఆర్టీసీ ఆక్యుపెన్సి రేషియో 94 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. రూ.500 గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని ఇందుకోసం ఇప్పటివరకు రూ.433 కోట్లు ఖర్చు చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను 50 లక్షల కుటుంబాలకు అందజేస్తూ దానికోసం రూ.1775.15 కోట్లు విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం చెల్లించిందన్నారు.. రూ.22,500 కోట్ల వేగంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందని రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇల్లు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని తద్వారా 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణమాఫీ జరిగిందని తెలిపారు. రైతు భరోసా సహాయాన్ని ఎకరానికి 12 వేల కోట్లు పెంచి ఇందుకోసం 18 వేల కోట్ల బడ్జెట్ను కేటాయించామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి 12,000 చెల్లిస్తున్నాం అన్నారు..సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించి ఇప్పటివరకు రూ.1206 కోట్ల రైతు ఖాతాల్లోకి మళ్లించడం జరిగిందని తెలిపారు.



## జిల్లా ఆరోగ్య కేంద్రాలకు జాతీయ నాణ్యత ప్రమాణాల పత్రం

### కలెక్టర్ అభిలాష అభినవ్ అభినందనలు



**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లాలోని నాలుగు ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ లభించడం పట్ల జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని సారంగాపూర్ మండలం చించోలిబి, లక్ష్మణచందా మండలం మల్లాపూర్, ముధోల్ మండలం తరోడ, బాసర మండలంలోని కౌట నాలుగు ఆరోగ్య కేంద్రాలకు ఈ జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్లు లభించినట్లు తెలిపారు. జాతీయ స్థాయి బృందం అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి, పలు నాణ్యత ప్రమాణాలను బేరీజువేసి ఉత్తమ నాణ్యత ప్రమాణాలు గల ఆరోగ్య కేంద్రాలుగా గుర్తింపును ఇచ్చినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు తమ పనితీరు కనబరిచి భవిష్యత్తులో మరిన్ని ప్రోత్సాహకాలు, అవార్డులు అందుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జాతీయ పతాకానికి అవమానం

### ఆలస్యంగా వెలుగులోకి..

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** బిజినేపల్లి మండలం వట్టెం గ్రామంలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ పతాకానికి అవమానం జరిగింది. పాఠశాలకు సంబంధించిన పాత గదులను కూల్చి నూతనంగా గదులను నిర్మిస్తున్నారు. గతంలో దాతలు బహూకరించిన 100 మీటర్ల జాతీయ పతాకాన్ని తరగతుల కోసం అని పరదాగా ఏర్పాటు చేశారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ బాగా వైరల్ అయింది. ఈ విషయమై మండల విద్యాధికారి రఘునందన్ రావు ను వివరణ కోరగా.. అలా వాడకూదని తెలియకపోవడంతో ప్రధానోపాధ్యాయులు పరదాగా ఉపయోగించారు. ఈ విషయంపై మళ్లీ పునరావతం అవుతే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పడం గమనార్హం.





# ఇబ్రహీంపట్నం పీఎస్ తనిఖీ

## రికార్డులు పరిశీంచిన ఎస్పీ

**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాల ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్దవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్పీ వెంట ఎస్.ఐ అనిల్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.




# గంజాయి నిందితులు నేర ప్రవర్తి మార్చుకోవాలి

## చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు

**కలంజ్యోతి, చందుర్తి :** గతంలో గంజాయి కేసులలో పట్టుబడిన వారికి బుధవారం చందుర్తి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో ఉన్న పాత నెరస్థులపై పోలీస్ నిఘా ఎప్పుడు ఉంటుందని, వారు తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేలగాలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో జిల్లా ఎస్పీ నేతృత్వంలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని,గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ & డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ లో స్థానిక ఎస్సై అంజయ్య, అశోక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పలువురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలం బల్వంతాపూర్ గ్రామానికి చెందిన జోగు పవన్ అనే యువకుడిని కులం పేరుతో దూషించడంతోపాటు, కొట్టి చంపుతామని బెదిరించిన పలువురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం... సదరు యువకుడు పేగడపల్లి మండలం బతికేపల్లి గ్రామానికి చెందిన ఓ అమ్మాయితో చనువుగా ఉండటం గమనించిన ఆమె తండ్రి మరి కొంత మంది సహాయంతో ఈ నెల 16 న సాయంత్రం మల్యాల నుంచి కారులో యువకుడిని బలవంతంగా బతికేపెల్లి తీసుకెళ్లాడు. అక్కడ కులం పేరుతో దూషించడంతో పాటు, కొట్టి చంపుతామని బెదిరించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి




## జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్య అధికారి,చీఫ్ సూపర్డింట్ వెహికల్ ఇంచార్జ్, సిట్టింగ్ స్వాడ్, ప్రిన్సిపల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 67, పరీక్ష కేంద్రాలలో 11,865 మంది విద్యార్థులు బ్యాక్ లాగ్ విద్యార్థులు 285 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21,వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయని అన్నారు. అన్ని పరీక్షలను ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. సీసీ టీవీ కెమెరాల నిఘాలో పరీక్షలను జరుగుతాయని అన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైల్ ఫోన్స్ స్మార్ట్ వాచ్లు అనుమతి లేదని అన్నారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు ఉంటుందని పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని. అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో , జిల్లా విద్య అధికారి రాము, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవతం చేయాలి

నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులు వేగవతంగా పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. రాయికల్ సారంగాపూర్ మండలాల్లో లోవిస్తృతంగా పర్యటించారు. రాయికల్ మండల బొర్నపల్లి గ్రామంలోని 20 లక్షల వ్యయంతో చేపట్టుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నెల రోజుల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇటిక్యాల గ్రామంలో 9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను అధికారులతో కలిసి పరిశీలించి. నెల రోజుల వరకు త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. అల్లిపూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి. ఏప్రిల్ మొదటి వారంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సారంగాపూర్ మండలం లచ్చక్క పేట గ్రామంలో చేపడుతున్న సిసి రోడ్ వర్క్స్ అని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నాగునూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవాఖాన నిర్మాణ దశలో ఉన్న పనులను పరిశీలించి. 2 నెలల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్లు ఎన్ఆర్ఈజీఎస్ క్రింద చేపడుతున్న సిసి రోడ్డు వర్క్స్ అన్ని కూడా వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో, మధు సుధను, డిఈ మిలిండు, ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీఎం, స్పీకర్ కు సగర సంఘం కృతజ్ఞతలు

## న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని సీఎంకి రాష్ట్ర కమిటీ వినతి



**కలంజ్యోతి, హన్మకొండ :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో విద్య, ఉద్యోగ రంగంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి తీర్మానం ఆమోదించడాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం మంగళవారం అసెంబ్లీలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి బిసి బిల్లు పై ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సగరుల జీవనస్థితిగతులపై వివరిస్తూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. గత నెల 25వ తేదీన పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కలిసి తమ సమస్యలను వివరించిన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సీఎం త్వరలోనే మీకు రిప్లై వస్తుందని హామీ ఇచ్చారు.





# ధనుష్‌తో బైజు

మలయాళ బ్యూటీ మమిత బైజు తెలుగులో వచ్చిన 'ప్రేమలు' మూవీతో ఓవర్ నైట్ స్టార్‌డమ్ అందుకుంది. ఆమె నటనకు దర్శకధీరుడు రాజమౌళి కూడా ఫిదా అయ్యారు. అలాగే తన అందం, అభినయంతో తెలుగు కుర్రాళ్ల మనసు గెలుచుకుంది. చేసింది ఒక్క సినిమానే అయినా ఈ బ్యూటీ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. దాంతో వరుస ఆఫర్లు క్యూ కడుతున్నాయి. అలా విష్ణు విశాల్, మాస్ మహారాజ్ రవితేజ, ప్రదీప్ రంగనాథన్ వంటి హీరోల సరసన నటించే ఛాన్స్ కొట్టేసింది. ఈ నేపథ్యంలో మరో సినిమాకు ఓకే చేసినట్లు ఓ న్యూస్ నెట్టింట వైరల్ అవుతుంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ తో సినిమా చేస్తోందని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే వీరిద్దరు జంటగా నటిస్తున్న చిత్రానికి 'పోర్ థోజిల్' ఫేమ్ డైరెక్టర్ విఘ్నేష్ రాజా దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే భారీ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వేల్స్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.